నోటీసులు అందజేత

దస్తురాబాద్, మార్చి 20 : నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దస్తురాబాద్‌లోని జిరాక్స్ సెంటర్ల యాజమానులకు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వర కు జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నేరడిగొండ, మార్చి 20 : బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. గురువారం నేరడిగొండ మండలంలోని బోండిడి గ్రామంలో బాల్య వివాహం జరిగే విషయాన్ని తెలుసుకుని జిల్లా బాలల సంరక్షణాధికారుల బృందంతో కలిసి అడ్డుకున్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇంట ర్మీడియట్ మొదటి సంవ త్సరం చదువుతున్న 17 సంవత్సరాల బాలికకు పెళ్లి నిశ్చయించినట్లు తెలిసిందన్నారు. ఈ విషయం తెలుసుకొని డిస్టిక్ చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్ వారి సహకా రంతో గ్రామానికి వెళ్లి బాల్య వివాహాన్ని అడ్డుకున్నట్లు తెలిపారు. . కార్యక్ర మంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కోఆర్డినేటర్ సతీశ్, పీవోఐసీ స్వామి, సూర్ ఎన్‌జీవో జిల్లా కోఆర్డినేట ర్ వినోద్, సోషల్ వర్కర్ రవికాంత్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Khanapur Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Bhaleti Madhu** S/o **Gangaram**, Age 36 Yrs, Occ:Pvt Employee, R/o. H.No.1-42, Sriram Nagar Khanapur, Nirmal (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Residential House No.18-5/1 (Old), 30-6 (New) (PTIN No.1237105944) total admeasuring 1133.00 Sq.fts equal to 126.00 Sq.yds or say 105.25 Sq.Mtrs, RCC plinth area 405.8 Sq. fts situated at Sriram nagar colony Khanapur, Nirmal District, within the limits of Municipality Khanapur under the jurisdiction of Regn. Sub Dist Khanapur and Dist. Regn Adilabad.

Bounded as: East : 13 Fts wide Road, **West** : Open Place of Marri Gangaram, **North**: House & Open place of Gaddi Suresh, **South :** Road to Godavari

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

Under instructions of my client Sri. Malepu Rajeshwar S/o. Malepu Chinnaiah R/o. H.No. MIG-3, Shanthinagar, Nirmal, I hereby issue the notice to the public as follows.

My client states that he has original link document No.2781/2008 of SRO Nirmal on 12.01.2025 while he was shifting his house articles at street Shanthinagar, Mandal: Nirmal. That Police Nirmal Town made efforts to trace out the missing document but not tracedas such inspector of police Nirmal Town issued a Certificate Dated: 05.03.2025 for the same in favour my client.

That, my client states that intending to avail loan from the bank by creating equitable mortgage of the said property in favour of the bank by deposit of title deeds he has derived title to the said property i.e., Document No.2781/2008, Sy.No. 1309, Plot No.15 Extent: 40 x 60, situated at Nirmal Shivar, Nirmal through purchase by the Regd. Sale Deed No.2781/2008 of SRO Nirmal, no person will get my right over the said property covered of SRO Nirmal and requested to return said original registered document if found by any person.

Hence public notice.

Sd/- D.SRIHARI, B.A.,LL.B, Advocate
Plot No.472, Road No.17, Gayathri Town ship, Dist. Nirmal (T.S.), Cell: 9440386026,

పని మనిషి దొంగ

- రెండు తులాల బ్రాస్‌లెట్, తులన్నర రెండు చైన్లు చోరీ
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, మార్చి 20 : యూట్యూబ్‌లో చూసి గోద్రెజ్ లాకర్‌ను ఓపెన్ చేసి అందులో ఉన్న బంగారు ఆభరణాలు దొంగలించడమే కాకుండా ఎవరికి అనుమానం రాకుండా అక్కడే పని చేస్తూ ఉన్న పని మనిషి అడ్డంగా దొరికిపోయింది. ఆమెతో పాటు ఇందుకు ప్రోత్సహించిన మరో వ్యక్తిని టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిలాబాద్ టూటౌన్ పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌లోని రిక్షా కాలనీకి చెందిన జాబు తిరుపతి ఈ నెల 17న తన ఇంట్లో ఉన్న గోద్రెజ్ లాకర్‌లో భద్రపర్చిన ఆభరణాలు తెరిచి చూశాడు. అందులో ఉన్న రెండు తులాల బ్రాస్‌లెట్, తులంనర చొప్పున రెండు చైన్లు ఉండగా అవి కనిపించకుండా పోయాయి. దీంతో బాధితుడు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ చేపట్టారు. తిరుపతి ఇంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన కోట

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

మమత నాలుగైదు నెలలుగా పని చేస్తుంది. అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను విచారించారు. ఆమె చోరీకి పాల్పడినట్లు ఒప్పుకుంది. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఇర్ఫాన్ పాషా వెల్డింగ్ పని చేస్తున్నాడు. వీరిద్ద రికి హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో పని చేసిన ప్పుడు పరిచయం ఉంది. పని చేస్తున్న ఇంట్లో దొంగత నానికి పాల్పడాలని సూచించాడు. తాను పని చేస్తున్న ఇంట్లో గోద్రెజ్ లాకర్‌కు డిజిటల్ కీ ఉందని తెలిపింది. దీంతో సయ్యద్ ఇర్ఫాన్ యూట్యూబ్‌లో చూసి పాస్‌వర్డ్ కొట్టమని చెప్పాడు. దీంతో ప్రయ త్నించగా ఆ లాకర్ ఓపెన్ అయింది. అందులో ఉన్న బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లింది. ఇర్ఫాన్‌ను పిలిచి రెండు తులాల చైన్ అప్పగించింది. అతను హైదరాబాద్‌లో ఆ బంగారాన్ని విక్రయించాడు. గురువారం ఆదిలాబాద్ బస్టాండ్‌కు మరోసారి బంగారాన్ని తీసుకెళ్లి విక్రయించేందుకు వచ్చిన ఆయ నను టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. విచారించగా వీరు నేరం ఒప్పుకున్నారు. వీరి నుంచి రెండు తులాల బ్రాస్ లెట్, 13 గ్రాముల చైన్, రూ.45వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకున్న ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ కరుణాకర్ రావ్, ఎస్ఐ విష్ణు ప్రకాశ్, ఐడీ పార్టీ కానిస్టేబుల్ బొట్టు రమేశ్, బబితా, రుక్మారెడ్డిని డీఎస్పీ అభినందించారు.

కేసీఆర్ హయాంలో అభివృద్ధి సాధ్యం

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ● లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



తలమడుగు: చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు, మార్చి 20 : కేసీఆర్ హయాంలో అభివృద్ధి సాధ్యమైందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోని రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాల 72 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో 15 రోజులకు ఒక్కోసారి వచ్చే చెక్కులు ఇప్పుడు మూడు నాలుగు నెలల తర్వాత వస్తున్నాయన్నారు. తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. అసెంబ్లీ సాక్షిగా తులం ఇవ్వమని ప్రకటించారన్నారు. అబద్దాలతో అధికారంలో వచ్చిన వాళ్లకు రాబోయే రోజుల్లో భంగపాటు తప్పదన్నారు. అనంతరం గ్రామంలో మృతి చెందిన పిడుగు గంగారెడ్డి, కొడిమెల నర్సింహులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం నిర్మిస్తున్న గద్దెను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీవో శేఖర్, జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాంసి(భీంపూర్), మార్చి 20 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లెల స్వామి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు గోవర్ధన్ యాదవ్, అనిల్, కేమ రాజన్న ఉన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి

ఎదులాపురం, మార్చి 20 : విపత్తు సంభవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో ఈ నెల 17 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురువారం సందర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు యువకులతో మాట్లాడారు. శిక్షణ అందిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుసరించే విధానాలు, ప్రాణాలు ఎలా కాపాడాలో వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

సదరం క్యాంపు పరిశీలన

దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు అందజేతకు చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గురువారం ఆదిలాబాద్ రిమ్స్‌లో నిర్వహించిన సదరం క్యాంపును పరిశీలించారు. సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వైకల్యం నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారని, వైకల్య ధృవపత్రం ఎలా అందజేస్తున్నారనే అంశాలను పరిశీలించారు. అన్ని రకాల వైకల్యాలకు సకాలంలో బాధితులకు ధృవపత్రాలు అందించే ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్, డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీడబ్ల్యూవో కే మిల్కా, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, వైద్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం,మార్చి 20 : క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని సిరికొండ గ్రామంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఫైనల్ దశకు చేరుకున్నాయి. 25 రోజుల పాటు సాగిన ఈ పోటీలో పొన్నారి వర్సెస్ చించగట్ జట్టు తలపడగా పొన్నారి విజేతగా నిలిచింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో పటేల్ సోమన్న, గండ్రత్ రమేశ్, జగదీశ్, రాజు, గంగయ్య, దేవన్న, రాము పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

బేల, మార్చి 20: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బేల మండలం చిందపల్లి గ్రామంలో ఏర్పా టు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్ పవార్, గంభీర్ ఠాక్రే, దేవన్న, ప్రమోద్ రెడ్డి, విపిన్, అరుణ్, జంగ్ శావ్, గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమంలో కవితది కీలక పాత్ర

కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

ఉట్నూర్ రూరల్, మార్చి 20 : రాష్ట్రంలోని బీసీలకు న్యాయం జరిగేందుకు, బీసీ బిల్లును అసెంబ్లీ ఆమోదం తెలపడంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకపాత్ర పోషించారని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో బీసీ సంఘం నాయకులతో కలిసి కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన బీసీలకు లబ్ధి చేకూరాలని కవిత ప్రభుత్వంపై ఒత్తిడి ఫలితంగా అసెంబ్లీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారాని అన్నారు. కవితకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దూట మహేందర్, క్రాంతి కుమార్, బాబాశ్యాం, భూమన్న, కోల సత్తన్న, పొన్నం సాయి కుమార్, కోలిపాక సుమన్, సూర్యభాను యాదవ్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 20 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ స్వయంకృషితో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు లభించాయని ఇది ఎంతో గర్వకారణమైన విషయమన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ భవిష్యత్‌లో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణవితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలు సేకరించి పరీక్షలు చేసి మండలాల వారీగా మహిళా సంఘాలకు విత్తనాలు అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గంగ మణి, మహిళలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 20 : రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజంట్లుగా నియమించుకోవాలని, ఏజెంట్ల బాధ్యతలు, హక్కులను తెలియజేయాలని సూచించారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, తదితర వివరాలు సవరించుకోవాలంటే తహసీల్, మున్సిపల్, ఆర్డీవో కార్యాలయాల్లో తమ దరఖాస్తులు ఇవ్వవచ్చన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బీజేపీ, టీడీపీ, వైఎస్సార్‌సీపీ, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి శుద్ధీకరణ కేంద్రం ప్రారంభం

జైనథ్, మార్చి 20: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించి సమాజానికి సేవ చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జైనథ్ ఆదర్శ పాఠశాలలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో రవీందర్ నాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కేసులో నలుగురిపై కేసు

ఉట్నూర్, మార్చి 20: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రంగా అక్రమంగా రేషన్ బియ్యం తరలింపులో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సీ కాజల్ సింగ్ తెలిపారు. బుధవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.40వేల విలువ గల 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. ఇందులో ప్రమేయమున్న రేషన్ డీలర్ కిష్టయ్య, ధారాసింగ్, వాహన డ్రైవర్ అరుణ్‌సింగ్, జ్ఞాన్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే వాహనం స్వాధీనపర్చుకున్నట్లు పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి పారిశుధ్య కార్మికుడి ఆత్మహత్య

తాంసి, మార్చి 20: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం కప్పర్ల గ్రామానికి చెందిన సలిగంటి రాజలింగ్(54) గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసై మంగళవారం పురుగుల మందుతాగగా వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 2 గంటలకు మృతి చెందాడు. మృతుని భార్య సలిగంటి దేవత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాధిక తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

ఎదులాపురం, మార్చి 20 : ఓ విద్యార్థి పాఠశాల నుంచి అదృశ్యమైన ఘటన ఆదిలాబాద్‌లో చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ వివరాల మేరకు.. బేల మండలం గణేశ్‌పూర్‌కు చెందిన మడావి లక్ష్మణ్ కుమారుడు రాకేశ్ పట్టణంలోని హాస్టల్‌లో ఉంటూ గోపాలకృష్ణ విద్యా మందిర్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుంచి గురువారం ఇంటర్ వెల్‌లో వెళ్లిపోయాడు. తిరిగి పాఠశాలకు రాలేదంటూ ఇంటికి వెళ్లలేదు. హాస్టల్‌లో కనిపించలేదు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవ్ రావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

ఎదులాపురం, మార్చి 20 : ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్ రెండో సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. ప్రతి రోజూ పరీక్ష సమయం కంటే విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. సిబ్బంది. పోలీసులు బాలబాలికలను వేర్వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. చివరి పరీక్షకు 8,323 మంది విద్యార్థులకు గాను 7,977 మంది హాజరు కాగా 346 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో జాదవ్ గణేశ్ తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

తెలంగాణ ఉద్యమకారుల వివరాలు సేకరణ

భైంసా, మార్చి 20 : తెలంగాణ ఉద్యమకారుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలంగాణ తెలుగు కళా నిలయం అధ్యక్షుడు పుండ్లిక్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల పుస్తకం కోసం ఈ వివరాలు సేకరిస్తున్నామని, వివరాలకు 9441333315 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రాత్రివేళ గర్భిణీ అవస్థలు

పురిటినొప్పులతో బాధ పడుతూ పీహెచ్‌సీ ఆవరణలో కూర్చున్న గర్భిణీ రవిత

బేల, మార్చి 20: బేల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో పిట్‌గావ్ గ్రామానికి చెందిన నిండు గర్భిణీ రవిత పీహెచ్‌సీకి వచ్చింది. స్టాఫ్‌నర్సు దేవిక, ఆయా సుశీలలు ఉండాల్సి ఉండగా.. అందుబాటులో లేరు. దీంతో గర్భిణీ పీహెచ్‌సీ గేటు వద్దనే పడిగాపులు కాసింది. సంబంధిత వైద్యాధికారులను ఫోన్‌లో సంప్రదించగా ఫోన్‌లిఫ్ట్ చేయలేదు. దీంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి కాల్ చేసి ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అలాగే మండలంలోని పాటన్ గ్రామానికి చెందిన బాలుడు ఆదిత్య కుక్క కాటు గురయ్యాడు. సాయంత్రం 5 గంటలకు రాగా.. 8 గంటలపాటు వేచి చూసి ప్రైవేట్ దవాఖానకు వెళ్లారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు సాయంత్రం అయిందంటే ఇంటికి వెళ్లి పోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రాత్రి సమయాల్లో వైద్యులను అందుబాటులో ఉండేలా చూడాలని రోగులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లులో మాలలకు అన్యాయం

నిర్మల్ అర్బన్, మార్చి 20: ఎస్సీ వర్గీకరణ బిల్లులో మాలలకు అన్యాయం జరిగిందని నిరసిస్తూ గురువారం నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మాల మహానాడు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ రంజిత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో 2011 జనాభా లెక్కల ఆధారంగా చేసుకుని మాల కులాలకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం దారుణమని దీనిని వెంటనే వెనక్కి తీసుకుని ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 18 శాతానికి పెంచాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, లక్ష్మణ్, పులి అశోక్, గంగాధర్, భూమేశ్, కిరణ్, గంగాధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్

బాసర, మార్చి 20 : బాసర ఆర్జీయూకేటీలో గురువారం ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహించినట్లు వీసీ గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు పాల్గొని కీలక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వారి పరిశ్రమలు సందర్శించడానికి అవకాశాలను కల్పిస్తామని, శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లను కూడా అందిస్తామని కే లక్ష్మీరెడ్డి కేఎల్‌ఆర్ ఇండస్ట్రీస్ యజమాని, ఇగ్నైట్ అండ్ ఇన్‌స్పైర్ బృందానికి మద్దతు ఇస్తూ హామీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

దస్తురాబాద్/కడెం,మార్చి20 : వేసవి కాలం దృష్ట్యా ఆయిల్ పామ్ తోటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు జిల్లా ఉద్యావన శాఖ అధికారి బీవీ రమణ సూచించారు. దస్తురాబాద్‌తో పాటు మండలంలోని భూత్కూర్ గ్రామాల్లో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను గురువారం ఆయన పరిశీలించారు. కడెం మండలంలోని కల్లెడ, నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట హెచ్‌వో స్పందన, క్లస్టర్ అధికారి నవీన్, హెచ్‌వో స్పందన, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీపీఆర్ ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్

ఎదులాపురం, మార్చి 20 : ఎన్‌సీపీఆర్ (జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్) ప్రతినిధులతో గురువారం ఆదిలాబాద్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ బాలల కార్మికుల నిర్మూలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో రెస్క్యూ చేసిన బాలకార్మికులను కల్పించిన పునరావాసంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి దుకాణాల్లో, హోటళ్లలో, షాపింగ్‌మాల్‌లో బాలకార్మికులు లేని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ రాజశ్వర అమ్మ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యంరెడ్డి, డీసీపీవో రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, షూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

దస్తురాబాద్, మార్చి 20: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆదేశించారు. దస్తురాబాద్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు మండలంలోని రేవోజీపేట, బుట్టాపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామ పంచాయతీల రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సర్వరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్‌రెడ్డి, సూపరింటెండెంట్ గోపాల్‌కిషన్, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఇదీ పరీక్షా కేంద్రమే..

అపరిశుభ్రంగా పరీక్షా గది

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే విద్యాశాఖ అధికారులు కేంద్రాలను కూడా కేటాయించారు. నిర్మల్‌లోని కస్బా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో విద్యార్థులు పరీక్ష రాసే గదులు అపరి శుభ్రంగా ఉన్నాయి. గుట్కా చెత్తాచెదారంతో విద్యార్థులకు స్వాగతం పలువుకుతున్నాయి. అధికారులు గదులను శుభ్రంగా ఉంచాలని విద్యార్థులు కోరుత